# 8వ కార్యం: సదఖ (దానం)

సదఖ అల్లాహ్ సాన్నిధ్యానికి చేర్పించే సత్కార్యాల్లో అతి ఉత్తమమైనది. దానిని మనిషి అల్లాహ్ వద్ద పెట్టుబడిగా పెట్టగలడు. అల్లాహ్ ఏ సత్కార్యాలనయితే వాటిని చేసిన వారి కొరకు పెంచుతాడో, వాటిని అదే స్థితిలో వదలడో వాటిలో ఒకటి సదఖా కూడా. ఇది త్రాసు బరువును అధికం చేస్తుంది. అల్లాహ్ ఆదేశం చదవండి సూర బఖర (2:276)లో:

يَمْحَقُ اللّٰهُ الرِّبَا وَيُرْبِي الصَّدَقَاتِ وَاللّٰهُ لَا يُحِبُّ كُلَّ كَفَّارٍ أَثِيمٍ

**"అల్లాహ్ వడ్డీని హరింపజేస్తాడు, దానధర్మాలను పెంచుతాడు. మేలును మరిచేవారిని, పాపిష్టులను అల్లాహ్ ఎంతమాత్రం ప్రేమించడు"**.

ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారని అబూ హురైరా ؓ ఉల్లేఖించారుః

مَنْ تَصَدَّقَ بِعَدْلِ تَمْرَةٍ مِنْ كَسْبٍ طَيِّبٍ، وَلاَ يَقْبَلُ اللَّهُ إِلَّا الطَّيِّبَ، وَإِنَّ اللَّهَ يَتَقَبَّلُهَا بِيَمِينِهِ، ثُمَّ يُرَبِّيهَا لِصَاحِبِهِ، كَمَا يُرَبِّي أَحَدُكُمْ فَلُوَّهُ، حَتَّى تَكُونَ مِثْلَ الجَبَلِ

**"ఎవరైనా పరిశుద్ధ సంపాదనతో ఖర్జూరానికి సమానంగా దానం చేస్తాడో –అల్లాహ్ పరిశుద్ధమైన వాటినే అంగీకరిస్తాడు– అల్లాహ్ దానిని తన కుడి చేతితో స్వీకరిస్తాడు, మళ్ళీ దానం చేసినవాని కొరకు దానిని పెంచుతాడు,**

https://teluguislam.net



**ఎలాగైతే మీలో ఎవరైనా తన గుఱ్రపు పిల్లను పెంచుతాడో. చివరికి అది పెరుగుతూ కొండంత పెద్దదిగా అయిపోతుంది".** (బుఖారి హదీస్ 1410, ముస్లిం 1014).

అందుకే ఒక్క రూపాయి అయినా, దానిని నీవు చిన్నదిగా, విలువలేనిదిగా భావించకు, అది నీవు నీ కొరకే సదఖా చేస్తున్నావు, ఎలా అనగా, అల్లాహ్ దానిని పెంచుతాడు, ప్రళయదినాన నీవు అంతే ప్రమాణం ముమ్మాటికి చూడవు. సదఖా చేయండని కొందరికి చెప్పబడినప్పుడు, అతని వద్ద కొంచమే ఉందని, ఆ కొంతపాటిని (తన కొరకే) ముందుకు పంపుకోవడంలో సిగ్గుపడి, సదఖా చేయకుండా ఆగిపోతాడు, పాపం అతనికి (ఈ హదీసు) తెలియదా? అతను తన కొరకే ముందుకు పంపుకున్న దానిని అతని పరమ ప్రభువు అనేకానేక రేట్లు దానిని పెంచుతాడు, చివరికి ఒక్క ఖర్జూరం ఉన్నదల్లా పర్వతమంత అయిపోతుంది.

అందుకే సదఖా చేయడంలో వెనుక ఉన్న వ్యక్తి చనిపోయే సమయంలో, ఇప్పుడే చావు రాకుండా, సదఖా చేసుకోడానికై కొంత గడువు కావాలని కోరుతాడు, బహుశా అప్పుడు అతనికి సదఖా యొక్క గొప్ప పుణ్యం గురించి నమ్మకం కలుగుతుందేమో, లేదా అందులో ఆలస్యం చేసినందుకు గల ఘోరశిక్ష గురించి తెలుస్తుందేమో. అల్లాహ్ ఇలా తెలిపాడుః

وَأَنْفِقُوا مِنْ مَا رَزَقْنَاكُمْ مِنْ قَبْلِ أَنْ يَأْتِيَ أَحَدَكُمُ المَوْتُ فَيَقُولَ رَبِّ لَوْلَا أَخَّرْتَنِي إِلَى أَجَلٍ قَرِيبٍ فَأَصَّدَّقَ وَأَكُنْ مِنَ الصَّالِحِينَ {المنافقون:10}

**మీలో ఎవరికయినా చావు వచ్చి, "నా ప్రభూ! నాకు మరికొంత గడువు ఎందుకు ఇవ్వలేదు? (ఇస్తే) నేను కూడా దానధర్మాలు చేసి సజ్జనులలో చేరేవాణ్ణి కదా!" అని పలికే దుస్థితి దాపురించకముందే మేము మీకు**

https://teluguislam.net



**ప్రసాదించిన దాని నుండి (మా మార్గంలో) ఖర్చు చేయండి.** (మునాఫిఖూన్ **63:10**).

అందుకే అధికంగా దానధర్మాలు చేస్తూ ఉండూ, నిశ్చయంగా అసలైన నీ సొమ్ము నీవు దానధర్మాలు చేసుకొని ముందుకు పంపుకున్నదే, మరి ఏదైతే నీవు వెనుక వదిలి వెళ్తావో అది నీది కాదు, ఇతరులది. హసన్ బస్రీ రహిమహుల్లాహ్ చెప్పారుః ప్రళయదినం అనేది బాధ మరియు కడుశోచనీయమైన దినం, అయితే అతి పెద్ద బాధ ఏమిటంటే మీలో ఎవరైనా తన సొమ్మును ఇతర త్రాసులో చూడడం. అది ఎలా జరుగుతుందో మీకు తెలుసా? అల్లాహ్ ఒక వ్యక్తికి ధనం ప్రసాదించాడు, అల్లాహ్ యొక్క వివిధ హక్కుల్లో దానిని ఖర్చు పెట్టాలని ఆదేశించాడు, అయితే అతను పిసినారితనం వహించి (ఖర్చు పెట్టలేదు) తర్వాత ఆ సొమ్ము అతని వారసునికి లభించింది, అప్పుడు అతను ఆ సొమ్మును అతని వారసుని త్రాసులో చూస్తాడు, అయ్యో! ఇది ఎలాంటి పోటురాయి, చికిత్స కానిది, పశ్చాత్తాప పడి తౌబా చేసుకుందామన్నా కాని పని. (హిల్ యతుల్ ఔలియా...: అబూ నుఐమ్ 2/145).

చేసే దానధర్మాలు చిత్తశుద్ధితో చేయి, దానిపై కృతజ్ఞత పలుకులు రావాలని వేచి ఉండకు, నీ చిత్తశుద్ధి ప్రకారమే నీ పుణ్యం పెరుగుతుంది. ఔన్ బిన్ అబ్దుల్లాహ్ రహిమహుల్లాహ్ తెలిపారుః పేదవానికి నీవు ఏమైనా ఇచ్చినప్పుడు అతను బారకల్లాహు ఫీక (అల్లాహ్ మీలో శుభం కలుగజేయుగాక) అని అంటే నీవు కూడా బారకల్లాహు ఫీక అని బదులు పలుకు, ఇలా నీ సదఖ చిత్తశుద్ధితో కూడినదవుతుంది. (హిల్ యతుల్ ఔలియా... 4/253).

https://teluguislam.net



# ఘనత గల సదఖాలు

మనిషి రోగం గాని చావు గాని దాపురించక ముందు ఆరోగ్య స్థితిలో లేదా కనీసం మొత్తానికే బిక్షాటన గురికాక ముందు లేదా తక్కువ సంపాదన గలవాడు తన శక్తి మేరకు సదఖా చేయడం అతిఉత్తమ సదఖాగా పరిగణిచబడుతుంది.

**(1)** అబూ హురైరా ﷺ ఉల్లేఖనం ప్రకారం, ఒక వ్యక్తి ప్రవక్త ﷺ వద్దకు వచ్చి ఓ ప్రవక్తా! ప్రతిఫలం రీత్యా ఏ దానం గొప్పది? అని అడిగాడు. అందుకు ప్రవక్త ﷺ ఇలా సమాధానం చెప్పారుః

أَنْ تَصَدَّقَ وَأَنْتَ صَحِيحٌ شَحِيحٌ تَخْشَى الفَقْرَ، وَتَأْمُلُ الغِنَى، وَلاَ تُمْهِلُ حَتَّى إِذَا بَلَغَتِ الحُلْقُومَ، قُلْتَ لِفُلاَنٍ كَذَا، وَلِفُلاَنٍ كَذَا وَقَدْ كَانَ لِفُلاَنٍ

**నీవు ఆరోగ్యంగా ఉండి, నీకు సంపదపై వ్యామోహం కూడా ఉండి, (దానం చేస్తే) బీదవాడినైపోతానన్న భయంతో పాటు, ధనవంతుడినై-పోవాలన్న ఆశ కూడా ఉన్న స్థితిలో చేసే దానం (ఎక్కువ ఘనత గలది). కాబట్టి నీవు దానధర్మాలు చేయడంలో ఆలస్యం చేయకు, చివరకు ప్రాణం గొంతుదాక వచ్చేసినప్పుడు, వానికి ఇంత, వీనికి ఇంత అని నీవు అన్నా (ఏమీ ప్రయోజనం ఉండదు). ఎందుకంటే అప్పటికే అది ఫలాన, ఫలాన (వారసుల సొత్తు) అయి ఉంటుంది.** (బుఖారి పదాలు 1419, ముస్లిం 1032).

అందుకే మైమూన్ బిన్ మహ్రాన్ రహిమహుల్లాహ్ తెలిపారుః నేను నా జీవిత కాలంలో ఒక దిర్హమ్ దానం చేసుకోవడం, నేను చనిపోయిన తర్వాత నా తరపున వంద దిర్హములు దానం చేయబడే దానికంటే ఎక్కువ నాకు ఇష్టం. (హిల్ యతుల్ ఔలియా... 4/87).

https://teluguislam.net



**(2)** అబూ హురైరా ﷺ అన్హు ఉల్లేఖించారు, ప్రవక్త ﷺ తెలిపారు:

خَيرُ الصَّدقةِ مَا كَانَ عَن ظَهرِ غِنىً، وَابْدَأ بِمَن تَعول

**అత్యుత్తమ దానం అవసరాలన్నీ తీరిన తర్వాత చేసే దానమే. అయితే నీపై ఆధారపడి ఉన్నవారితో ఖర్చు పెట్టడం మొదలు పెట్టు.** (బుఖారి 1426, ముస్లిం 1034,).

పై హదీసు భావమేమిటంటేః మనిషి తనపై, తన మీద ఆధారపడి ఉన్నవారిపై తగిన రీతిలో ఖర్చు చేసిన తర్వాత మిగిలినది దానం చేయటం అత్యుత్తం. అంటే అతను దానం చేసిన తర్వాత మరొకరి ముందు చెయ్యి చాపే పరిస్థితి రాకూడదు.

అబూ హురైరా ﷺ ఉల్లేఖించారుః ప్రవక్త ﷺ చెప్పారుః

**سَبَقَ دِرْهَمٌ مِائَةَ أَلْفِ دِرْهَمٍ** ، قَالُوا: وَكَيْفَ؟ قَالَ: **كَانَ لِرَجُلٍ دِرْهَمَانِ تَصَدَّقَ بِأَحَدِهِمَا وَانْطَلَقَ رَجُلٌ إِلَى عُرْضِ مَالِهِ فَأَخَذَ مِنْهُ مِائَةَ أَلْفِ دِرْهَمٍ فَتَصَدَّقَ بِهَا**

**"ఒక దిర్హమ్ ఒక లక్ష దిర్హములపై గెలుపొందింది".** అదెలా ప్రవక్తా! అని సహచరులు అడగ్గా, ఇలా సమాధానమిచ్చారుః **"ఒక వ్యక్తి వద్ద రెండే రెండు దిర్హములు ఉండగా అతను అందులో నుండి ఒక దిర్హమ్ దానం చేశాడు, మరో వ్యక్తి తన ధన బంఢారం వైపనకు వెళ్ళి అందులో నుండి ఒక లక్ష దానం చేశాడు".** (నిసాయి 2527, అహ్మద్ 2/379, హాకిం 1519, ఇబ్ను హిబ్బాన్ 3347, సహీహుల్ జామి 3606).

ఇక దానం, దాని ప్రయోజనం రీత్యా ఒకప్పుడు ఒక విధంగా ఎక్కువ శ్రేష్ఠత గలదైతే, మరొకప్పుడు మరో విధంగా ఘనతగలది కావచ్చు, ఏ అవసరం ప్రజలకు ఎక్కువగా ఉంటుందో దాని పుణ్యం చాలా గొప్పదిగా ఉంటుంది.

ప్రజలకు నీళ్ళ అవసరం ఎక్కువ ఉన్న సందర్భంలో ఒక వ్యక్తి అత్యుత్తమ దానం ఏదీ? అని అడిగినందుకు నీళ్ళు త్రాపించటం అని ప్రవక్త ఉపదేశించారు. యుద్ధవీరులకు ధన రూపంలో సహాయం అవసరం ఉన్న సందర్భంలో ఒక వ్యక్తి ఘనతగల దానమేది? అని అడిగినందుకు అల్లాహ్ మార్గంలో ఖర్చు పెట్టడం అని ప్రవక్త చెప్పారు.

బుద్ధిమంతుడైన ముస్లిం పేదలకు ప్రతి సీజన్ లో ఏ అవసరం ఎక్కువగా ఉంటుందో తెలుసుకొని అది తీర్చటానికి ముందడుగు వేయాలి. ఇలా అతని పుణ్యం పెరుగుతుంది, త్రాసు బరువు అధికమవుతుంది.